# పేద ప్రతిభావంతులకు అండ

## ఉపకారవేతనాలకు దరఖాస్తులు ఆహ్వానించిన 'నార్త్ సౌత్ ఫౌండేషన్'

**ఈనాడు, హైదరాబాద్:** ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 'నార్త్ సౌత్ ఫౌండేషన్' ఆర్థిక తోడ్పాటునందించనుంది. చదువు కొనసాగించడంలో వారికి సహకరించేందుకుగాను ఉపకారవేతనాలు అందించనుంది. ఈ మేరకు అర్హులైన విద్యార్థుల నుంచి సంస్థ దరఖాస్తులు ఆహ్వానించింది. అక్టోబరు 15ను దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా నిర్ణయించింది. ఈ ఏడాది మొత్తం మూడు వేల మందికి ఉపకారవేతనాలు అందజేయనున్నట్లు వెల్లడించింది. 10వ తరగతి, 12వ తరగతి(ఇంటర్మీడియట్), సీఈటీ/జేఈఈ/నీట్ ఫలితాల్లో తమతమ రాష్ట్రాల్లో అత్యధిక మార్కులు/ర్యాంకులు పొందిన 10 శాతం మందిలో ఒకరిగా ఉన్నవారే ఉపకారవేతనానికి అర్హులని తెలిపింది. ఇంజినీరింగ్, మెడిసిన్, డెంటల్, వెటర్నరీ, వ్యవసాయ ప్రొఫెషనల్ కోర్సుల్లో లేదా ప్రభుత్వ/ప్రభుత్వ సహకార పాలీటెక్నిక్ కళాశాలల్లో వారు ప్రవేశాలు పొంది ఉండాలని. . కుటుంబ వార్షికాదాయం రూ. లక్ష కంటే తక్కువ ఉండాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ, ప్రభుత్వ సహకార పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఉపకారవేతనాల మంజూరులో ప్రాధాన్యమిస్తారు. విద్యార్థులు https://www.northsouth.org/app6/Login.aspx లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. 'నార్త్ సౌత్ ఫౌండేషన్' అమెరికా కేంద్రంగా పనిచేస్తోంది.